క్లుప్తంగా

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



చిల్పూరు: పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం -2024 క్యాలెండర్, డైరీలను సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారడోజు నర్సింహారావు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింహారెడ్డి, క్రాంతి కృతాత్మమూర్తి, రాంమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, మూల లక్ష్మి, వనజారాణి, రోజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

జనగామ: జిల్లా కేంద్రం హైదరాబాద్‌రోడ్డు ఏకశిల బీఈడీ కళాశాల ఎదురుగా ఉన్న వేద ఆయుర్వేదిక్ పంచకర్మ, వెల్‌నెస్ సెంటర్ స్థాపించి 7 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 6వ తేదీన(శనివారం) ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మెడ, మోకాళ్ల నొప్పులు, పక్షవాతం, చర్మసంబంధిత, కీళ్ల తదితర నొప్పులకు వైద్య శిబిరంలో వైద్య సేవలు ఉంటాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్‌కు చెందిన చాకలి కొండయ్య మృతి చెందాడు. కాగా దహన సంస్కారాలకు కోసం బాధిత కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు గురువారం ఆర్థికసాయం అందజేశారు. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు రూ. 5వేలు, సర్పంచ్ మూసిని సునీతరాజుగౌడ్ రూ. 5 వేలు, నాయకులు గుండు శ్రీనివాస్ రూ. 2 వేల సాయం అందించారు.

నియామకం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియల్ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న భూక్య రాజు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు విలేకరులతో మాట్లాడుతూ తన నియమానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు నారాయణతో పాటు రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వర్క్‌షాప్‌నకు ఉపాధ్యాయురాలి ఎంపిక

జనగామ రూరల్: అమెరికా హార్వర్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఆంగ్ల పరిజ్ఞానం పెంపొందించే నిర్వహించే వర్క్‌షాప్‌నకు లింగాలఘన్‌పూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన ఇంగ్లిష్ టీచర్ బి గ్రేస్ ఎంపికైనట్లు డీఈఓ కె రాము గురువారం ప్రకటనలో తెలిపారు. ఈనెల7వ తేదీ నుంచి 12 వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే సదస్సుకు హాజరవుతారని తెలిపారు.

ఇంటర్నెట్ రూటర్ అందజేత



చిల్పూరు: రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గురువారం సర్పంచ్ మారేపల్లి తిరుమల కృష్ణమోహన్‌రెడ్డి ఇంటర్నెట్ రూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నెట్ సౌకర్యంలేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి నెట్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

బైండోవర్

తరిగొప్పుల: ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లోని మట్టిని అక్రమ రవాణా చేస్తున్న పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. గురువారం మండలంలోని అబ్దుల్‌నాగారం శివారులో మట్టిని అక్రమంగా తరలిస్తున్న చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన పొక్లెయినర్ డ్రైవర్ బానోత్ అనిల్‌తో పాటు మండలంలోని నర్సాపూర్, అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన బెల్లం మహేందర్, బెల్లం అనిల్, మ్యాక నవీన్, ఇరుమల్ల వినయ్, మూల నరేష్, మూల అజయ్, చింతల కుమార్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

నివాళి

దేవరుప్పుల: సీర్మాలకు చెందిన బీఆర్‌ఎస్ మండల యువజన నాయకుడు మేడ రాందయాకర్ తండ్రి రామనర్సయ్య మృతిచెందాడు. కాగా, గురువారం రామనర్సయ్య మృతదేహానికి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, ఏల సోమసుందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మేకల సంపత్, మాచర్ల బాబు, హన్మంతు, ఎంపీటీసీ మేడ కళ్యాణి వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ



జనగామ: 17వ వార్డులో పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున



జనగామ: 30వ వార్డులో దరఖాస్తుల స్వీకరణలో కౌన్సిలర్ శ్రీనివాస్



జనగామ: దరఖాస్తులు స్వీకరిస్తున్న కౌన్సిలర్ ఎండీ.సమ్మద్



స్టేషన్‌ఘన్‌పూర్: మీదికొండలో దరఖాస్తులను స్వీకరిస్తున్న సింగపురం ఇందిర

జనగామ: జనగామ పట్టణంలోని 17, 23, 29, 30 వార్డులతోపాటు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రజాపాలన గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి ఆరుగ్యారంటీల కోసం దరఖాస్తులు స్వీకరించారు. పట్టణంలో నాలుగు వార్డుల్లో 2,545 దరఖాస్తులు రాగా, మిగతా వార్డులు కలుపుకొని 3,025 వచ్చినట్లు ఇన్‌చార్జ్ కమిషనర్ చంద్రమౌళి వెల్లడించారు. 30,17వ వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య పరిశీలించారు. నెహ్రూ పార్క్ సెంటర్ లోని సెయింట్ పాల్స్ హైస్కూల్ దరఖాస్తు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. కౌన్సిలర్లు జక్కుల అనిత వేణుమాధవ్, బొట్ల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు చెంచరావు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల సతీష్, ఎండీ కమాలుద్దీన్, కందుల రాజు, కూరపటి రాజ్ చంద్ర, కేమిడి కృష్ణ, రాఘవేంద్ర, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి, తిప్పారపు విజయ్ కుమార్, ఉడుగులు నర్సింహులు, పులి భరత్, మీడియా ఇన్‌చార్జ్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారి చౌడేశ్వరీ టీం చైర్మన్ సంపత్ కుమార్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను ఆయన ప్రారంభించారు. సర్పంచ్ బానోత్ జయరాం నాయక్, మంజుల, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం అర్హులైన పేదలందరూ దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా గురువారం మండలంలోని రాఘువాపూర్, మీదికొండ, కొత్తపల్లి గ్రామాల్లో గ్రామసభలు చేపట్టగా ఇందిర ఆయా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారపాక రవి, కాంగ్రెస్ నాయకులు నాగరబోయిన శ్రీరాములు, కాసాని బొందయ్య, పవన్, రావుల రవి, మహేష్‌రెడ్డి, రాంచందర్, రాజు, కె.మహేందర్, పంచాయతీ కార్యదర్శులు అశ్విన్‌రెడ్డి, అనురాధ, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ పరిశీలన

మీదికొండలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభను ఆర్డీఓ వాసం రామ్మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు సరిపడా దరఖాస్తులు ఉన్నాయని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట డీసీహెచ్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, ఎంపీఓ సుధీర్‌కుమార్, సర్పంచ్ నాగరబోయిన మణెమ్మయాదగిరి, ఉపసర్పంచ్ పొన్నం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: ప్రజా పాలన గ్రామసభలు మండలంలోని గ్రామాల్లో కొనసాగుతోంది. గురువారం కోనాయిచలం, షాపల్లి, సూరారం, అల్వార్‌బండా తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి, డీఈఓ కె.రాము సూచించారు. మండలంలోని పొట్టిగుట్టతండా, లాకావత్‌తండా, మాధాపురంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ ఉమామహేశ్వర్, ప్రత్యేక అధికారి హుస్సేన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మండలంలోని గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల అధికారులు ప్రజా పాలనను చేపట్టారు. ఆరు గ్యారంటీల కోసం పలువురు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. మండల స్పెషలాఫీసర్లు ఇస్మాయిల్, బాలకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణ, సర్పంచ్‌లు పంజాల తార, కుందెన మల్లేశం, తాతిరెడ్డి భవాని, బందారం సుశీల, ఎంపీటీసీ గూడెపు లతశ్రీ పాల్గొన్నారు.

ప్రజలు ఆందోళన చెందొద్దు

చిల్పూరు: గ్రామ సభలు ముగిశాయని ప్రజలు ఆందోళనలు చెందొద్దని గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్కరి దరఖాస్తు పూర్తయ్యే వరకు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి కొర్నెలియస్ అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో ప్రజాపాలన గ్రామ సభ సర్పంచ్ పుట్ట అంజనీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ప్రత్యేకాధికారి రమేష్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్, ఎంపీఓ మధుసూదన్, ఎంపీటీసీ సాదం నర్సింహులు, ఏపీఎం ఈద రమేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ, పంచాయతీ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకుంటాం..

గ్రామ సభలు ముగిసినా ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకొని అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో దరఖాస్తుదారుల సమస్యలు తెలుసుకున్నారు. సాదం గట్టయ్య, పుట్ట కిరణ్‌రెడ్డి, తాటి సునీల్, పోలేపల్లి మల్లారెడ్డి, యశ్వంత్ రెడ్డి, ఊరడి యాదగిరి, జీడి కోర్నేల్, రాజన్న, రాజు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 17 వరకు దరఖాస్తుల ఆన్‌లైన్

లింగాలఘణపురం: ప్రజా పాలన ఆరు గ్యారంటీల అభయహస్తం దరఖాస్తులను ఈ నెల 17 వరకు ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ శివలింగయ్య ఆదేశించినట్లు తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ సురేందర్ తెలిపారు. గురువారం తహసీల్దార్ బృందం ఐకేపీ భవనంలో, ఎంపీడీఓ బృందం ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్లు, లాప్‌టాప్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కొక్క బృందంలో 9 నుంచి పది మంది కంప్యూటర్ ఆపరేటర్లను ఏర్పాటు చేసి ఎలాంటి తప్పులు దొర్లకుండా వచ్చిన దరఖాస్తులను కంప్యూటరైజ్ చేయనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా గురువారం జీడికల్, రాంచంద్రగూడెం, కిష్టగూడెం, పటేల్‌గూడెంలో అభయ హస్తం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగింది.

పాలకుర్తి టౌన్: ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులందరూ ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. డీఆర్‌డీఓ మొగులప్ప, మహిళా సంక్షేమ అధికారి జయంతితో కలసి ఆయన మాట్లాడారు. తహసీల్దార్ తీరం దాసు వెంకటేశం, ఎంపీఓ రవికుమార్, జిల్లా అధికారి కొండల్ రెడ్డి, సర్పంచ్ మోసి బాలు, ఎంపీటీసీ బానోత్ చత్రు, ఉప సర్పంచ్ హరిలాల్ పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు



బచ్చన్నపేట: దరఖాస్తులు తీసుకుంటున్న ఎంపీడీఓ



పాలకుర్తి టౌన్: సమావేశంలో పాల్గొన్న అధికారులు



దేవరుప్పుల: పొట్టిగుట్టతండాలో..



లింగాలఘణపురం: కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్న తహసీల్దార్ వినయలత

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సురేష్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామస్తుల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని 5వ, 8వ వార్డుల్లో రూ.10లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నానని, గ్రామంలో దాదాపు అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రెయినేజీలు, వీధి దీపాలపై ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామని, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభ్యున్నతికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఈఓ సత్యనారాయణ, వార్డు సభ్యులు కుంభం నరేందర్, కొలిపాక వేణు, రమేష్, నాయకులు కనకం గణేష్, కుంభం కుమార్, మధు పాల్గొన్నారు.

ఎక్కువ మందికి పని కల్పించాలి



జఫర్‌గఢ్: ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ కోరారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. డీవీఓ నాగేశ్వర్‌రావు, గాదెపాక రాజు, సంధ్య, ఏపీఓ రాజకళ, ఈసీ రమేష్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

బచ్చన్నపేట: విద్యార్థులను తీర్చిదిద్ది సమాజ నిర్దేశకులుగా తయారు చేసే ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి మూసిని వేణుగోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల అధ్యక్షుడు భాస్కరుని పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడిని ఉత్తముడిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. పదో తరగతిలో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం పీఆర్‌టీఎఫ్-2024 క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యదర్శి నవీన్‌కుమార్, కోతి, అశోక్, విష్ణుకుమార్, ప్రవీణ్‌కుమార్, సంగీత, మాధురి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న వేణుగోపాల్ తదితరులు

‘కొమ్మూరిని విమర్శిస్తే సహించేది లేదు’

బచ్చన్నపేట: డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులను చేశారని, పలు హాస్టళ్లకు సొంత ఖర్చులతో భూమి కొనుగోలు చేసి విరాళంగా అందించారన్నారు. గోదావరి కెనాల్‌కు సొంత ఖర్చులతో అంచనా వేయించిన అభివృద్ధి ప్రదాతపై సీపీఎం నాయకులు చేర్యాల పెద్ద చెరువులో భూమిని ఖబ్జా చేశారని విమర్శలు చేయడం తగదని, వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎర్రోళ్ల రాజుయాదవ్, నర్సింహ యాదవ్, నవీన్ యాదవ్, చల్ల సంతోష్‌రెడ్డి, బండారి భాస్కర్, కాయిత విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యానాథ్

అర్చకుడు రంగాచార్యులకు ఆలయ నిర్మాణం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో 52 ఏళ్ల అర్చకుడిగా, పూజారిగా పనిచేసిన సౌమిత్రి రంగాచార్యులకు గ్రామస్తుల కోరిక మేరకు వారి సహకారంతో అర్చకుడి కుమారులు ఆయనకు ఆలయ నిర్మాణం చేపట్టారు. గతంలో ఎక్కడా లేని విధంగా శ్రీరాముడి సేవలో తరించిన అర్చకుడికి అదే స్వామివారి సన్నిధిలో ఆలయ నిర్మాణం చేయడం విశేషం. అర్చకులు రంగాచార్యులు కుమారులు లక్ష్మణాచార్యులు, రామాచార్యులు, కుమార్తె వకులా కుమారి, అల్లుడు రాఘవాచార్యులు, భార్య కృష్ణకుమారి ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రుల విగ్రహాలను చేతబూని ఉన్న అర్చకుడు సౌమిత్రిరంగాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా ఆలయాన్ని నిర్మించారు. సదరు ఆలయ ప్రారంభోత్సవాన్ని గురువారం శాస్త్రోక్తంగా ఘనంగా చేపట్టగా ముఖ్య అతిథులుగా హాజరైన భద్రకాళి దేవస్థాన ప్రధాన ఆచార్యుడు శేషయ్యస్వామి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉమ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాపోలు మధుసూదన్‌రెడ్డి, రిటైర్డ్ ఎస్పీ మాధవాచార్యులు, యాజ్ఞికపీఠం ప్రధాన ఆచార్యులు కిషోరస్వామి, రాఘవాచార్యులు, కిషోరాచార్యులు, వరుణ్‌కుమార్‌చార్యులు, గ్రామస్తులు సానాది రాజు, కుంబోజు రాములు, ఐలోని సుధాకర్, పోకల నారాయణ, చాడ రాజ్‌కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఆలయాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

6,7న నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు



క్రీడా పోటీల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి: సేవాలాల్ సేన ఆధ్వర్యాన ఈ నెల 6,7 తేదీల్లో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కునుసోత్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.8,016, రెండో బహుమతి రూ.6,016, మూడో బహుమతి రూ.4,016, నాల్గో బహుమతి రూ. 2,016 దాతల సహకారంతో అందజేయనున్నట్లుగా పేర్కొన్నారు. పోటీలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మూడవత్ గణేష్, మాలోత్ సురేష్‌బాబు, దిలీప్, అర్జున్ పాల్గొన్నారు.

యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి..

యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో దశాబ్ది జిల్లా స్థాయి ఉత్సవాలు ఈనెల 12,13,14 తేదీల్లో పాలకుర్తిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలకు మైదానంలో అన్ని వసతులతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణించేందుకు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బహుమతి రూ. 20వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు, నాల్గో బహుమతి రూ. 8వేలు, ఐదో బహుమతి రూ. 6వేలు, ఆరో బహుమతిగా రూ. 4వేలు గా నిర్ణయించామని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 96764 28932, 83280 04828, 99596 95365లలో సంప్రదించాలని వారు కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

చిల్పూరు: కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డిని గురువారం బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తుండగా మండలంలోని వంగాలపల్లి స్టేజీ వద్ద బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి శాలువాలతో సన్మానించారు.

శబరిమలకు బయలుదేరిన దీక్షాపరులు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బస్‌స్టేజీ కాలనీకి చెందిన అయ్యప్ప మాలధారులు గురుస్వామి మరిపెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన ఇరుముడులు కట్టుకొని గురువారం శబరిమలకు బయలుదేరారు. దామోదర్, శ్రీనివాస్, రంజిత్ ఉన్నారు.

సంతాపం

బచ్చన్నపేట: లింగంపల్లికి చెందిన మాజీ కారోబార్ భిక్షపతి(70) మృతి పట్ల గ్రామస్తులు గురువారం సంతాపం ప్రకటించారు. కారోబార్‌గా ప్రజలకు కొన్నేళ్లుగా సేవలను అందించాడు. ఈ నెల 3న ఆలేరులోని బంధువుల ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్లి తిరుగుప్రయాణంలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో భిక్షపతి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి పట్ల బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధ, సర్పంచ్ కుందెన మల్లేశం, ఉప సర్పంచ్ భాస్కర్, నాయకులు ఎర్రోజు రమేష్, ఆనంద్, అయిలయ్య, కిష్టయ్య, శివకుమార్, సంతోష్ ప్రగాఢ సంతాపం తెలిపారు.

మాదిగల భవిష్యత్తే లక్ష్యం



మాట్లాడుతున్న సోమశేఖర్

జనగామ రూరల్: మాదిగల భవిష్యత్, ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఐక్య పోరాటం చేయాలని ఎంఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సీహెచ్.సోమశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని విజయఫంక్షన్ హాల్‌లో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ నేతృత్వంలో నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. మాదిగల భవిష్యత్ తరాల బాగుకు విద్యార్థి నాయకులు ఉద్యమించాలని, జాతిని, సమాజాన్ని చైతన్యం చేయాలని చెప్పారు. అనంతరం ఎంఎస్‌ఎఫ్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గందమల్ల ఉదయ్‌కుమార్, అధికార ప్రతినిధిగా టి.తేజ, ప్రధాన కార్యదర్శిగా వల్పూరి శ్రావన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వరున్, పాల్సన్ రాజ్ ఎన్నికయ్యారు.

వెలగని హైమాస్ట్ లైట్లు



దేవరుప్పుల: మండల కేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారిలో హైమాస్ట్ లైట్లు వెలుగకున్నా పట్టింటుకునే నాథులు కరవయ్యారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. జనగామ-తిర్మలగిరి మధ్య టోల్‌గేట్ నిర్వహణలో ఉన్న ఈ రహదారిలో దేవరుప్పుల చౌరస్తాలో కిలోమీటర మేర హైమాస్ట్ లైట్లను అమర్చి రెండున్నర ఏళ్ల గడిచినా ప్రారంభానికి పరిమితమయ్యాయి. ఈ విషయంలో పాలకవర్గాలు, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తడంతో దుకాణ సముదాయాలు మూయగానే రహదారిలో అంధకారం వెలుగు చూస్తుంది.